# అలసట

రచన :
శ్రీ డి. అమరేశ్వరరాయ శర్మ.

అతడు జీవిత బాటలో నడయాడలేక అలసట చెందాడు. అతని జీవితం అలా చుక్కాని లేని నావలా, అగమ్య గోచరంగా, బ్రతుకు బాటపై విరక్తి కల్గటానికి కారకులు-ముగ్గురే ముగ్గురు.

మొదటి వ్యక్తి మూర్తి:-తను చదువుకునే రోజుల్లో కాకతాళీయంగా మూర్తి అతనికి పరిచయ మయ్యాడు. ఆ పరిచయం కొన్నాళ్ళకు విడదీయరాని బంధంగా తయారయింది. మూర్తి అతనితో మామూలుగా వుంటూ వచ్చాడు. కాని అతని మానసిక దర్పణములో, కన్ను మూసినా, కనులు తెరచినా మూర్తి ప్రతిబింబమే కనబడి, అతని మనసును కళవళ పెట్టి కలతలకు దారి తీసేది. కాని మూర్తి అనుక్షణం అతనికి సన్నిహితంగా వుంటూనే, మనసును మాత్రం దూరంచేసుకో సాగాడు. అతడు మాత్రం మూర్తినే ప్రాణ స్నేహితునిగా భావిస్తూ, మూర్తిని తలచని క్షణమంటూ లేక, మదికి మిగుల ఆశలు జనింపజేస్తూ, ఆ మమతను, ఆ అనురాగ బంధాన్ని త్రెంపుకొనలేక, మాలతీలతలా హృదయాన్ని ప్రాణస్నేహితునిగా భావిస్తున్న మూర్తితో పెనవేశాడు. మూర్తి అతని అమాయకత్వానికో లేక యెక్కడ యేడ్చి పోతాడనో అతనితో పరిచయంగా సన్నిహితంగా వుంటున్నట్లుమాత్రం నటిస్తూండేవాడు.

మూర్తి అతనితో వాళ్ళ స్వగ్రామం వెళ్ళి అతని యింటిలో అనురాగ బీజాలు అందరి మనసుల్లో పంచిపెట్టి, తనకేమీ పట్టనట్లుండేవాడు. హృదయాలతో చెలగాట మాడాలని కొందరి ఉద్దేశ్యమో లేక హృదయంలోని అల్లకల్లోలానికి బలికావాలని కొందరి దురదృష్టమో కాని ఆతనికి రెండవదే మిగిలింది. ఒకని చెప్పుడు మాటలువిని, ప్రాణ స్నేహితునిగా భావింపబడుతున్న మూర్తి తన హృదయానికి దూరమయాడు. ఆ పరిస్థితులలో యెవరి హృదయం మాత్రం కుత కుత మని ఉడికిపోదు? స్నేహితుని విలువ తెలిసికొనకుండా-అవసరాలకుమనుష్యులనుపయోగించుకుంటూ, మనుషుల మనసులను తృణప్రాయంగా చూస్తూ, రెండు కలసిన హృదయాలను రెండుగా విడగొట్టే ఒకానొక నీచుని ప్రబోధం వలన మూర్తి అలా అతని స్నేహాన్ని విడనాడాడంటే దాని నేమనాలి? ఎవరో యెక్కడోగాని ఉండరు, విరిగిన మనసులను కలిపేవారు. కాని ఇలాంటి తుచ్ఛులు, నీచులు అనేకమంది వుంటారు-హృదయాలను తునాతునకలుచేసి ఒక్క చిన్నముక్కకూడా వారికి దొరకకుండా, సహృదయత్వాన్ని నిలువనా చీల్చివేసే కిరాతకులు, ఛండాలురు.

ఎవరి ఖర్మకు యెవరు భాద్యులు? అతని మనస్తత్వం అలాంటిది. కొందరు యెన్ని ప్రతిబంధకాలు, యెన్ని కష్టాలువచ్చినా, తొణకకుండా పెదవుల మీద దరహాసం వెదజల్లుతూనే వుంటారు. కాని కొందరు యే చిన్ని కదలికకు తట్టుకోలేక, గాలికి కదలే ఆకుల వోలె, బహు సున్నితంగా వుంటారు. ఈ రెండవరకం మనుష్యులు మానసికంగా పసి

పిల్లలన్న మాట. దుఃఖం వచ్చినా, సుఖం వచ్చినా నిలుపుకోలేరు.

మొదటిరకం వ్యక్తులు ప్రతి అడుగునూ తూచివేస్తారు. కాని యీ రెండవరకం మనుష్యులు ఆలోచనా రహితంగా, ఇలా మానసికంగా బాల్యంలో వుంటూ, తమకు తామే ముప్పు తెచ్చుకుంటూ ఉంటారు. అతను యీ రెండవ రకంవాడు కాబట్టే ప్రాణస్నేహితుని యెడబాటుకు, ఎదలో మది రగిలించే అనేకమైన కారణాలకు తట్టుకోలేక, కొట్టుమిట్టాడుతున్నాడు. కాని బ్రద్దలుగా, ముక్కలుగా, ఛిన్నాభిన్నమైన అతని మనస్సును కలిపే - సుఖతరము చేసే పుణ్యాత్ముడెవరు?

ప్రతివాడు యెప్పటికప్పుడు అగ్నికి ఆజ్యం తోడైనట్లు నిప్పులు మండేటట్లు మాట్లాడేవాడే కాని, అతని హృదయంలో రగుల్తొనే అగ్నిజ్వాలలు వారికేం తెలుసు? అందుకే అతడు అగ్ని జ్వాలలు రగుల్కొని బాధతో సతమత మవుతున్న తన హృదయానికి శాంతి చేకూర్చుకొనలేక మానసికంగా అలసట చెంది, రోజురోజుకూ చిక్కి శల్యమై నీరసించి పోతున్నాడు. మరి అతని మనస్సు నందలి సంక్షోభాన్ని మాన్పటానికి ఆ సర్వేశ్వరుడైన పరాత్పరుడే తోడ్పడాలి. మరి యీతని అదృష్ట మెట్లున్నదో యేమో, ఎవరి కెవరు?

ఇలాంటి మానసిక సంక్షోభంతో సతమత మయ్యే అతని జీవితంలో రెండవ వ్యక్తి ప్రవేశించి, మదిలో రగిలే అగ్నిజ్వాలలను రగుల్కొలిపారు - ఆమె సరోజ: - ఎప్పటికప్పుడు కవ్విస్తూ, ఊరిస్తూ అతని జీవితానికి అడ్డుబాటుగా నిల్చింది. దీనితో మొదటి సంఘటనను మరపుజేసుకునే ప్రయత్నంలో అతనుండి, అలాటి సౌఖ్యాన్నతడు పొందగలిగాడా అంటే, లేదు. దురదృష్టవంతుడు మేరువు పర్వతమును చేరినను, సిరిరానోల్ల దన్నట్లయిందాతని జీవితం.

సరోజతో పరిచయం అతనికి ఉల్లాసం కన్పించినా అతడు యెప్పటికప్పుడు ఆమె కన్పించకపోతే హృదయశోకానికి గురయ్యేవాడు. సరోజకు అతనంటే, అభిమానము, ప్రేమకూడా ఉండవచ్చు. ఆమె యెప్పటికప్పుడు అతనికి క్రొత్త భావాలను పుట్టిస్తూ, చేరువగా వచ్చి చేయి దాటిపోయే ఆమె మనస్తత్వానికి అతని మనస్సు నిస్పృహ చెందింది. ఎందుకొచ్చిన జీవితమా అని బాధపడిమాత్రం ప్రయోజనం శూన్యంగా గోచరించింది. సరోజ ధ్యాస మెండయింది. మనిషి యెండిపోయి చిక్కి శల్యావశిష్టుడైనాడు. సరోజకు ఉన్నట్లుండి యెందుకో యీతనిపై ద్వేషం జనించింది. ఎందుకు అని ప్రశ్నవేస్తే సమాధానం ఎవరు చెప్పగలరు? ఆడువారి అంతర్యపు లోతులు ఎవరి కర్థమవుతాయి గనుక? ఏమో యెందుకు ద్వేషించిందో? ముందెందుకు ప్రేమించిందో? బహుశా ఆమె ఆశించిన దేమిటో ఆమెకు అందకపోయి వుండవచ్చు! ఆశించిన దేమిటనేది మాత్రం ఊహాతీతం.

ఇలా ప్రాణస్నేహితుని యెటబాటును సహించలేక కాంతావ్యామోహితుడై దానిలో నిపుణుడు కాలేక, దురలవాట్లను అలవాటుచేసికొని, రోజు రోజుకీ అదో పరిపాటై, హృదయ సంక్షోభమైన యెడబాటును, ఆ అలవాట్లతో తగ్గించ ప్రయత్నించాడు. కాని మానసిక దౌర్బల్యుడు యేమిచేయగలడు? చేసేదేముంది గనుక? అనుకోకుండా అవధానితో పరిచయం పెంచుకుని, మూర్తి కంటు మిన్నగా, ప్రాణస్నేహితునిగా, తన

(తరువాయి 22వ పేజీలో)

గానూ, ఇంజనీర్లుగానూ దేశపు వ్యవసాయోత్పత్తి ఇతోధికం చేయడానికి భారత ప్రభుత్వానికి తోడ్పడుతున్నారు.

ప్రజారోగ్య శాఖలలోకూడా వీరు చేసే కృషి స్థానిక ప్రజలకి శిక్షణ యివ్వడం డాక్టర్లకీ, నర్సులకీ వైద్యసహాయకులకీ శిక్షణ యిచ్చే కేంద్రాలు ఏర్పాటుచేస్తారు. వైద్య విద్యార్థులకి ఉపకార, ఉచిత వేతనాలిచ్చి వారి విద్యాభివృద్ధికి తోడ్పడతారు. ఉదాహరణకి ఇండొనీషియాలో డాక్టర్ల కొరత ఉండడంచేత వీరక్కడ యిట్టి కేంద్రాలు ఏర్పాటుచేస్తారు.

ఈ సంస్థ చేసే సహాయం, జాతి, మత, కుల రాజకీయ, వ్యక్తిగత వ్యత్యాసాలతో సంబంధం లేకుండా అందరికీ లభిస్తుంది. వీరు సహాయం అవసరమని తోచిననాడు ఆ వ్యక్తి, ఆ సంస్థ ఎవరన్న సంగతి ఆలోచించరు. నిజంగా సహాయం ఎవరికి కావల్సి ఉంది అన్న సంగతి ఒక్కటే వారికి కావల్సింది. ఆ సంస్థ కానొక మతసంస్థకి చెందినదిగానూ, ఒక దేశానికి చెందినదిగానూ కూడా భావించుకోడంలేదు. ఈ సంస్థలో పనిచేస్తూ, ఆయా దేశాలకి సహాయం చేసేవారంతా, ఆయా దేశాలలో చాలాకాలంగా వుండి స్థానికపౌరులకి సహాయంచేసిన సేవాతత్పరులు. వీరుసేవాభావాన్ని ఒక నిర్ణీతరూపంలోనికి తీసుకురావడానికి వీరు కృషిచేస్తున్నారు. స్వయంసహాయానికి దీక్షపూనినవారికి వీరి సహాయం లభించి విజయ సాధనకి వీలవుతోంది.

"గ్లోబల్."

(18వ పేజీ తరువాయి)

హృదయఫలకంలో ఇముడ్చుకున్నాడు. కాని వ్యక్తులందరు ఒకేవిధంగావుంటే ప్రపంచంలో వింతలూ, విశేషాలు యేముంటయ్ ఇంకా? అవధాని అతనికి అన్ని దురలవాట్లను చేసి, అందినంత డబ్బుతో అతనితోబాటు ఆనందం అనుభవించాడు. కాని అది డబ్బు-ఎంతకాలం వుంటుంది ఖర్చుచేస్తూవుంటే? డబ్బు చేతిలో లేకపోతే ఇలాటి మిత్రులు దరిజేరరుగా? అతను యెలా పోతేనేం? అనే నిర్లక్ష్యము. మరి డబ్బు చేతిలోవున్నప్పుడు యెందుకో మరి ఆ ప్రేమంతా ఒలకబోయటం? అదంతా ఓ నటన.

అలా అతడు మొదటి వ్యక్తిచే దెబ్బతిని, రెండవ వ్యక్తితో నిరసనచెంది, మూడవ వ్యక్తితో పరిచయం వలన, భౌతిక కాయాన్ని మాత్రం, ప్రపంచానికి వదలి, మానసికంగా యిప్పటికీ బాధపడుతూ అలసటచెంది దారీ, తెన్నూ గానక అలానే నిర్జీవ విగ్రహంలా పడివున్నాడు. మరి ఇక అతనికి దారి యేమిటీ అని అడిగితే సమాధానం ఒక్కటే! ఆదే - రోజు రోజుకి పాపంపండి పరమ నీచులుగా తయారవుతూన్న మనుష్యులకు, సంఘం పేరిట అవినీతిపనులు చేసే పాడు సంఘానికీ, నిశ్చల సరోవరంలో రాయివేసి దాని ప్రశాంతతను భంగపరచినట్లు ద్వేషం, అసూయలను రగుల్కొలిపే యీ రక్కసి ప్రముక్కడులకు, హృదయం - అనురాగం అంటే అర్థం తెలియని మొద్దు మొద్దులైన బడుద్ధాయిలకు, పాపం, పుణ్యం యెరుగని ఏ పవిత్ర మూర్తులకు అపవాదుల నంటగట్టే అవినీతి పరులకు, ఇంకా ఇలాటి దగా, మోసాలతో నిండివున్న, యీ నరక కూపమైన...యీపాడు ప్రపంచాన్ని వదలి శాశ్వతంగా భగవంతునిసన్నిధిచేరుటే!!